మొక్కలే జీవనాధారం : జడ్జి గోవర్ధన్‌రెడ్డి

కోర్టు ఆవరణలో మొక్క నాటుతున్న న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి

సూర్యాపేటలీగల్, నవంబర్ 18 : మానవజాతి మనుగడకు మొక్కలే ఆధారమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, న్యాయమూర్తి ఎస్.గోవర్ధన్‌రెడ్డి అన్నారు. కార్తికమాసం సోమవారం పట్టణ కోర్టు ఆవరణలో ఇతర న్యాయమూర్తులతో కలసి మొక్క నాటి మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు, బార్ అసోసియేషన్ కార్యదర్శి డి.మల్లయ్య, సీనియర్ న్యాయవాది వి.వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

లగచర్ల గిరిజనులపై దాడి హేయం : బీఆర్ఎస్


మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య

తుంగతుర్తి, నవంబర్ 18 : లగచర్లలో పరిశ్రమల ఏర్పాటు కోసం భూ సేకరణను అడ్డుకున్న గిరిజనులతో పాటు ఇతర రైతులపై కాంగ్రెస్ నాయకులు, పోలీసులు కలిసి దాడులు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ గిరిజనుల భూములను లాక్కోవడంతో కడుపు మంటతో వారు తిరుగుబాటు చేశారన్నారు. అలాంటి వారిపై సీఎం సోదరుడి అనుచరులు దాడులు చేయడాన్ని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారిపై అక్రమ కేసులను ఎత్తివేయాలని, జైలల్‌లో పెట్టిన వారందరిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాకునాయక్, దుర్గయ్య, విజయ్, సుధాకర్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి : పీడీఎస్‌యూ

మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్

సూర్యాపేటటౌన్, నవంబర్ 18 : పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేశ్ అన్నారు. సోమవారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావస్తున్నా విద్యారంగ సమస్యలపై దృష్టి పెట్టకపోవడం, విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడంతో సమస్యలు పెరిగి విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజు కట్టాలని ఒత్తిడి చేస్తున్నాయని, చిన్న తరహా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు మూత పడుతున్నాయని మండి పడ్డారు. విద్యార్థులకు ఉచితంగా బస్, మెట్రోపాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, నాయకులు కె.శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, మహేశ్, పవన్, జీవన్, గణేశ్, నవీన్, రంజిత్ తదితరులున్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలి : పీఓడబ్ల్యూ

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ, పీఓడబ్ల్యూ నాయకులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 18 : ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ప్రభుత్వ దవాఖానలను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారసాని చంద్రకళ, కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక విక్రమ్ భవన్‌లో సోమవారం ప్రైవేట్ దవాఖానల ఫీజు దోపిడీపై రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా చేయనున్న ఉద్యమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందక పోవడంతో తప్పని పరిస్థితుల్లో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాత, నాయకులు ఐతరాజు పద్మ, కట్ట కల్పన, రేణుక, పీవైఎల్ నాయకులు జాన్ సుందర్, రమేశ్, శ్రీకాంత్ ఉన్నారు.

'బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి'


కలెక్టరేట్‌లో ఏఓకు వినతిపత్రం అందిస్తున్న కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ నాయకులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 18 : రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో, సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత విద్యార్థులు 19వేల మంది, గిరిజన విద్యార్థులు 6వేల మంది మొత్తం 25వేల మంది చదువుకుంటున్నారని వీరి ఫీజులను తక్షణమే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సోమవారం ఏఓకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధన్యాకుల శ్రీకాంత్‌వర్మ, బానోతు వినోద్‌కుమార్, నాయకులు సతీశ్, మనోహర్, అనిల్, నరేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి : సోమన్న

నూతన కమిటీకి నియామక పత్రాలు అందిస్తున్న ఎమ్మార్పీస్ నాయకులు

హుజూర్‌నగర్, నవంబర్ 18 : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ ఈనెల 23వ తేదీన నల్లగొండలో జరుగనున్న ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న అన్నారు. స్థానిక టౌన్‌హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మెరిగా మట్టపల్లి, ఎంఎస్పీ మండలాధ్యక్షుడిగా గుండెపంగు బాబు మాదిగను ఎన్నుకున్నారు.

అలరించిన ఘటోత్కచుడి నృత్య ప్రదర్శన

మెమొంటో అందుకుంటున్న గుంటి పిచ్చయ్య

మఠంపల్లి, నవంబర్ 18 : మండల కేంద్రానికి చెంది ప్రముఖ సినీ, రంగస్థల కళాకారుడు గుంటి పిచ్చయ్య సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కేపీఆర్ కన్వెన్షన్‌లో వాసవి, వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఘటోత్కచుడి వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా కళాకారుడు గుంటి పిచ్చయ్యను ప్రముఖులు సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ రాచర్ల కమలాకర్ విజయలక్ష్మి, కలకొట్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

హిందూ చైతన్య రథయాత్రకు స్వాగతం

తుంగతుర్తి, నవంబర్ 18 : అయోధ్య నుంచి మొదలైన హిందూ చైతన్య రథయాత్ర సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది. స్థానిక రామాలయ అర్చకులు కాటూరి రామాచార్యులు, అయ్యప్ప, శివస్వాములు, భక్తులు స్వాగతం పలికారు. రాముడి దర్శనం చేసుకోలేని వారా కోసం రథయాత్ర జరుగుతుందని ఇన్‌చార్జి దుబ్బాక వనిత, పాపిరెడ్డి తెలిపారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

బాధితుల ఫిర్యాదులను పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, నవంబర్18 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా తన కార్యాలయంలో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. 30 ఫిర్యాదులు రాగా వాటిని సంబంధిత పోలీస్ స్టేసన్‌లకు పంపించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాం జరిగేలా చూడాలన్నారు. సివిల్ కేసులన్నీ కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని, భూ సమస్యలను కోర్టు ద్వారానే పరిష్కారం చూపాలని పోలీసులు తలదూర్చితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసిన గిరిజన సంఘం నాయకులు

చందంపేట, నవంబర్ 18 : కొడంగల్ నియోజకవర్గంలో లగచర్లలో గిరిజనులపై దాడి నేపథ్యంలో వారికి మద్దతు తెలిపేందుకు వెళ్తున్న పలువురు బీఆర్ఎస్ పార్టీ గిరిజన సంఘం నాయకులను పోలీసులు సోమవారం తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గిరిజన సర్పంచుల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జర్పుల లోక్యానాయక్ మాట్లాడుతూ గిరిజన సంఘం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రలో సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై తిరుగుబాటు ప్రారంభమైందని పేర్కొన్నారు. లగచర్ల ఘటనపై పోలీసులు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు. అరెస్ట్‌అయిన వారిలో మాజీ ఎంపీటీసీ ఇస్లావత్ బాలపద్దిరాజు, నాయకులు రాంకోటి, బలరాంనాయక్, పాండు, గోపాల్, రాజునాయక్, బిక్కు నాయక్, సీత్యానాయక్ పాల్గొన్నారు.

ఆక్రమణ దారుల నుంచి భూమిని రక్షించాలని వినతి


ఎస్పీ, కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదును చూపుతున్న సోమయ్య, అంజమ్మ

నల్లగొండ, నవంబర్ 18: నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లి గ్రామంలోని 620,634,635,636 సర్వే నంబర్లలో తమకున్న మూడు ఎకరాల భూమిని వెంచర్ దారులు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, వారి నుంచి తమకు రక్షించాలని చర్లపల్లికి చెందిన ఎలిజాల సోమయ్య, అంజమ్మ దంపతులు కోరారు. ఈ విషయమై సోమవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం జడ్పీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 30 ఏండ్ల కింద తాము భూమి కొనుగోలు చేసి సేద్యం చేసుకుంటున్నట్లు చెప్పారు. అదే గ్రామానికి చెందిన మందడి వెంకట్‌రెడ్డి, పిన్నపురెడ్డి గోపాల్‌రెడ్డి తమ భూమిని వెంచర్‌కోసం అమ్మమని ఒత్తిడి తెచ్చారని, తాము ఒప్పుకోక పోవడంతో దానిని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. భూ ఆక్రమణను అడ్డుకున్న తమను కొట్టారని, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. అధికార పార్టీ నేతల అండదండతో తమను బెదిరిస్తున్నారని, వారితో తమకు ప్రాణభయం ఉందని తెలిపారు. తక్షణమే క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కలెక్టర్, ఎస్పీలను కోరారు.

వాసవీ కన్యకా పరమేశ్వరి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా అమ్మవారి విగ్రహ ఊరేగింపు

నకిరేకల్, నవంబర్ 18 : నకిరేకల్ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో నిర్మించిన వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగం గా సోమవారం ఆలయంలో ప్రతిష్ఠించనున్న విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గర్రె రామ్మూర్తి, బ్రహ్మదేవర లక్ష్మయ్య, పద్మావతి, వీర్లపాటి రాంబాబు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వీర్లపాటి జానయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు బ్రహ్మదేవర రమేశ్, రామ్మోహన్, నర్సింహారావు, మురళి, భక్తులు పాల్గొన్నారు.

ఫార్మా బాధిత కుటుంబాలపై దాడిచేసిన వారిని శిక్షించాలి

- జడ్పీ సీఈఓకు సేవాలాల్ సేన వినతి

జడ్పీ సీఈఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

దామరచర్ల, నవంబర్ 18: కొడంగల్ నియోజకవర్గంలోని ఫార్మా బాధిత కుటుంబాలపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జడ్పీ సీఈఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సేన జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌నాయక్ మాట్లాడుతూ కొడంగల్ నియోజక వర్గంలోని లగచర్ల, హకీంపేటతో పాటు పలు తండాల ప్రజలు ఫార్మాసిటీకి భూములు ఇవ్వలేదనే కక్షతో అధికారులు, నాయకులు ఇష్టారాజ్యంగా దాడులకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఫార్మాసిటీ కోసం చేపట్టిన భూ సేకరణను వెంటనే విరమించుకోవాలనీ, రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలనీ, మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీసులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు రాందాస్, మోహన్‌నాయక్, శ్రీనూనాయక్, దస్రూనాయక్, తులసీరాంనాయక్ పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న బాలకృష్ణ

నిడమనూరు, నవంబర్ 18 : మండలంలోని బంకాపురం గ్రామానికి చెందిన బూడిద శ్రీను కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నడు. నిరుపేద కావడంతో చికిత్స కోసం ఇబ్బంది పడుతుండగా దాతల నుంచి సేకరించిన రూ.62 వేలను సోమవారం అమ్మా నాన్న ఫౌండేషన్ చైర్మన్ పేలసూడి బాలకృష్ణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీను వైద్య ఖర్చుల కోసం సాయం అందించిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో ఉన్నం చినవెంకటేశ్వర్లు, బండారు రామయ్య, సైదయ్య, రాయపాటి శ్రీను, బొంగరాల శ్రీనివాస్, చిన్న సత్యనారాయణ,
మధు, శ్రీను, బుర్రయ్య, వెంకన్న, బండి శ్రీను పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

మిర్యాలగూడ, నవంబర్ 18: ఉరేసుకొని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో చోటు చేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హౌసింగ్‌బోర్డు కాలనీలోని ఇంట్లో అద్దెకుంటున్న కొమ్ము మౌనిక(31) కుటుంబ కలహాలతో విసుగుచెంది భర్త రమేశ్ ఇంట్లో లేని సమయంలో వంటగదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి మహిళ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

నార్కట్‌పల్లి, నవంబర్18 : మండల కేంద్రంలోని కామినేని దవాఖాన వద్ద ఆగివున్న బొలేరో వాహనాన్ని కారు వెనుక నుంచి అతివేగంగా ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్‌కు చెందిన గుర్రం బాలరాజు కుటుంబ సభ్యులతో కలిసి నకిరేకల్‌లోని తమ బంధువుల ఇంటికి కారులో వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కామినేని ఆస్పత్రి ముందు 65వ నంబర్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న బొలేరోను వెనుక నుంచి ఢీకొట్టాడు. దాంతో కారులో ఉన్న ఇద్దరు మహిళలకు తీవ్రంగా, మిగిలిన ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. దాంతో వారిని చికిత్స నిమిత్తం కామినేని దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దళితులను అణిచివేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు దుర్గాప్రసాద్

చండూరు, నవంబర్18: కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీలో ఉన్న దళితులను అణివిచేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఇరిగి దుర్గా ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకోసం పనిచేసిన దళితులను అధికారంలోకి రాగానే పార్టీ నుంచి దూరం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం చండూరు మండలంలోని చామలపల్లి గ్రామానికి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వచ్చిన రోజే కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కలకొండ వెంకటయ్యను దళితుడైనందునే తొలగించారని తెలిపారు. దళితులు రాజకీయంగా ఎదుగలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, దీనిని ఎమ్మార్పీఎస్ ఖండిస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య పరీక్షలు

రామగిరి, నవంబర్ 18 : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘం భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్ యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. డాక్టర్ భాను తేజారెడ్డి వారికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకట్‌రెడ్డి, జెల్లా శ్రీశైలం, మండలల అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాద వాసుదేవ్ పాల్గొన్నారు.

నేడు నల్లగొండ పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నీలగిరి, నవంబర్18: నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో 11 కేవీ లైన్‌కు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు మంగళవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ వేణుగోపాలాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గొల్లగూడ, బస్టాండ్, పద్మావతీకాలని, ఆర్టీసీ కాలని, బీటీఎస్, మిర్యాలగూడరోడ్, డాక్టర్స్ కాలనీ, పాతబస్తీ, జామామసీద్, హౌసింగ్‌బోర్డు కాలనీ(మునుగోడు రోడ్డు), ఉస్మాన్‌పుర, హనుమాన్‌నగర్, మాధవనగర్, స్టార్ ఫంక్షన్‌హాల్, బొట్టుగూడ, గుండ్లపల్లి క్రాస్‌రోడ్, హిమగిరికాలనీ, గోకుల్‌నగర్, బ్లూహిల్స్ కాలనీ, అసద్‌నగర్, క్లాక్‌టవర్, శ్రీనగర్‌కాలనీ, హౌసింగ్‌బోర్డు(ఎన్జీ కళాశాల), తులసీనగర్, జమ్ములగూడ, లైన్‌వాడ, ఖాజాబౌలి, శ్రీకృష్ణనగర్, డీవీకే రోడ్డు, చైతన్యపురి కాలనీ, గణేశ్‌నగర్, లెప్రసీ కాలనీ, సాయినగర్, అబ్బాసియా కాలనీ, పోతుగడ్డ, రెహమాన్‌బాగ్, ఇస్లాంపుర, రైతుబజార్, పంజేషా, ముత్యాలమ్మ కాలనీ, అబ్బాసియాకాలనీ-2, సిమెంట్ రోడ్డు, అక్కచెల్మ, సిదార్థకాలనీ, శ్రీరామ్‌నగర్‌కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి'

చందంపేట, నవంబర్ 18 : చందంపేట మండలంలోని రేకులగడ్డతో పాటు పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని రేకులగడ్డ గ్రామానికి చెందిన బాణావత్ రవికుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందించారు. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మహిళలు ఉచిత బస్సు సదుపాయాన్ని పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వాహనాలు జీపులు, ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. దాంతో ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

పీడీఎస్ బియ్యం కేసులో ఇద్దరిపై పీడీయాక్టు : ఎస్పీ

సూర్యాపేటటౌన్, నవంబర్ 18 : పీడీఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తున్న కేసులో ఇద్దరిపై పీడీయాక్టు నమోదు చేసి చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పీడీఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేసే వారిపై పటిష్టమైన నిఘా ఉంచామన్నారు. కోదాడ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జూలై నెలలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వ చేసిన 14మంది నిందితులపై కేసు నమోదు చేసి 32.5టన్నుల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

ఈ కేసులో నిందితులైన ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాలకు చెందిన పసుపుల నర్సింహారావు, ఖమ్మానికి చెందిన ఆత్మకూరు జగదీశ్ ఇలాంటి నేరాలకు పాల్పడుతుండగా గుర్తించి పీడీయాక్టు నమోదు చేసేందుకు కలెక్టర్‌కు నివేదిక పంపామన్నారు. అమలు చేస్తూ కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో ఇద్దరినీ చంచల్‌గూడ సెంట్రల్ జైల్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. నర్సింహారావుపై గతంలో పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి సంబంధించి 3కేసులు, జగదీశ్‌పై రెండు కేసులున్నాయన్నారు.

వ్యాధినిరోధక టీకాల వాడకంపై జాగ్రత్తలు పాటించాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

ఆరోగ్య దీపికను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

సూర్యాపేట రూరల్, నవంబర్ 18 : వ్యాధి నిరోధక టీకాలు వాడకంపై జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. జిల్లా కేంద్రంలోని పీజీఎఫ్ కళాశాలలో సోమవారం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బందికి వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రైవేట్ దవాఖానల్లో విరివిగా ఉపయోగించే యాంటీ బయోటిక్స్ వల్ల దుష్ప్రభావాలు సంభవిస్తాయన్నారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ముద్రించిన ఆరోగ్య దీపికను ఆవిష్కరించి వైద్యాధికారులకు అందించారు.

సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి

టేకుమట్లలో సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, నవంబర్ 18 : సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణలో ధాన్యం ఆరబోత

నేరేడుచర్ల ఆర్టీసీ బస్టాండ్‌లో ఆరబోసిన ధాన్యం

నేరేడుచర్ల, నవంబర్ 18: పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో గల ఆర్టీసీ బస్టాండ్‌ను కొంత మంది ధాన్యం వ్యాపారస్తులుకు అడ్డగా మారింది. చౌరస్తా వద్దే ఆర్టీసీ బస్సులు నిలుస్తుండడంతో బస్టాండ్‌కు బస్సుల రాక పోకలు తగ్గాయి. ఎప్పుడో ఒక సారి ఏదో ఒక బస్సు మాత్రమే బస్టాండ్‌లోకి వస్తుంది. దీన్ని అదునుగా తీసుకొన్న కొంత మంది దళారులు ఏకంగా బస్టాండ్ ఆవరణలోనే ధాన్యం రాసులు పోసి ఎండ బెడుతున్నారు. అయినప్పటికీ ఆర్టీసీ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇలానే నిర్లక్ష్యం చేస్తే ఇతర కార్యక్రమాలకు కూడా ఆర్టీసీ బస్టాండ్‌ను ఉపయోగిస్తారని స్థానికులు అంటున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలని, ఎవరికైనా కాంట్రాక్ట్ పద్ధతిలో అప్పగిస్తే ఆర్టీసీ సంస్థకు ఆధాయం అయినా సమకూరుతుందని సూచిస్తున్నారు.

వైభవంగా పంబా ఆరట్టు మహోత్సవం

పంబా ఆరట్టు నిర్వహిస్తున్న అర్చకులు

గరిడేపల్లి, నవంబర్ 18 : మండల కేంద్రంలో ధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో పవన్ కుమార్ ఆ